క్లుప్తంగా

పెద్దవూర ఎంపీడీఓగా రమేశ్‌ దీన్‌దయాళ్‌



పెద్దవూర : పెద్దవూర మండల పరిషత్‌ అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ)గా కె.రమేష్‌ దీన్‌దయాళ్‌ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కేతేపల్లి ఎంపీడీఓగా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై పెద్దవూరకు వచ్చారు. ఇక్కడ పూర్తి అదనపు బాధ్యతలపై ఎంపీడీఓగా పనిచేస్తున్న కూస్‌రెడ్డి విజయకుమారి సెలవుపై వెళ్లినందున కె.రమేష్‌ దీన్‌దయాళ్‌ను పూర్తి స్థాయి ఎంపీడీఓగా నియమిస్తూ జెడ్పీ చైర్మన్‌ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన రమేష్‌ దీన్‌దయాళ్‌ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులతో సమన్వయం చేస్తు మండల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నిడమనూరు : మండల కేంద్రంలోని రాంనగర్‌ కాలనీలో రూ.10లక్షల వ్యయంతో చేపట్టే పనులకు శుక్రవారం ఎమ్మెల్యే నోముల భగత్‌ శంకుస్థాపన చేశారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మ, మార్కెట్‌ చైర్మన్‌ మర్ల చంద్రారెడ్డి, చేకూరి హన్మంతరావు, తాటి సత్యపాల్‌, మాచర్ల దాసు, మేరెడ్డి వెంకట రమణ, లింగప్ప, రామలింగయ్య, కలావతి, మాదుబాబు, సంపత్‌ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే పోడు భూములకు హక్కు పత్రాలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్‌) : పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని గిరిజనులు, గిరిజన సంఘాలు, వామపక్ష పార్టీలు చేసిన సుదీర్ఘపోరాట ఫలితంగానే నేడు ప్రభుత్వం 4లక్షల ఎకరాలకు హక్కు పత్రాలు అందిస్తుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌ నాయక్‌ అన్నారు. శుక్రవారం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 11లక్షల మందికి హక్కు పత్రాలు కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చి నేడు 4లక్షల ఎకరాలకు 1లక్ష 51వేల మందికి మాత్రమే హక్కు పత్రాలు ఇవ్వడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఉన్నారు.

విద్యుత్‌ స్తంభాన్ని ఢీకొట్టిన కారు

మాడుగులపల్లి : వేగంగా వెళ్తున్న కారు అదుపు తప్పి రోడ్డు వెంట ఉన్న విద్యుత్‌ స్తంభాన్ని ఢీకొట్టింది. మండలంలోని చిలుమర్తి గ్రామ శివారులో శుక్రవారం ఘటన చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బొమ్మకల్లు గ్రామానికి చెందిన వ్యక్తి కారులో మాడుగులపల్లి వైపునకు వెళ్తున్నాడు. చిరుమర్తి గ్రామ శివారుకు రాగానే కారు అదుపుతప్పి రోడ్డు వెంట స్తంభాన్ని ఢీ కొట్టడంతో అది విరిగిపడి తీగలు కిందకు జారి కాసేపు రహదారిపై వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ప్రమాద ధాటికి కారు ముందు భాగం దెబ్బతిన్నది. డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. సాయంత్రం వరకు విద్యుత్‌ సరఫరాకు అంతరాయం ఏర్పడి గ్రామస్తులు ఇబ్బందిపడ్డారు.

నోటుబుక్స్‌ అందజేత

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని గణేష్‌పాడు గ్రామ ప్రాథమిక పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు శుక్రవారం బంజారా మహిళ ఎన్‌జీఓ డాక్టర్‌ ఆనంద్‌ పరిమళ సంయుక్తంగా పలకలు, నోట్‌ పుస్తకాలు, పెన్నులను అందించి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా తాను కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోబ్రియా, ఈసీ గోపాల్‌, సుజాత, గోవింద్‌ పాల్గొన్నారు.

ఎంఈఓను సస్పెండ్‌ చేయాలని ఆర్డీఓకు వినతి

చందంపేట : చందంపేట ఎంఈఓను సస్పెండ్‌ చేయాలని డిమాండ్‌ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకొండ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ దేవరకొండ డివిజన్‌ అధ్యక్ష, కార్యదర్శులు రమావత్‌ లక్ష్మణ్‌, బుడిగ వెంకటేశ్‌లు మాట్లాడుతూ ఎంఈఓ కార్యాలయంలో అందుబాటులో ఉండకుండా సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి సదరు ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాముల్‌, దీపావత్‌ చందు, కేతావత్‌ శ్రావణ్‌, శివ పాల్గొన్నారు.

జనగర్జన సభను విజయవంతం చేయాలి

దేవరకొండ : ఖమ్మంలో 2వ తేదీన నిర్వహించనున్న కాంగ్రెస్‌ పార్టీ జనగర్జన సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ సీనియర్‌ నాయకులు రమావత్‌ జగన్‌లాల్‌ నాయక్‌, కేతావత్‌ బీల్యానాయక్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సభకు దేవరకొండ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ జనగర్జన సభకు ముఖ్య అతిథిగా రాహుల్‌గాంధీ హాజరు కానున్నట్లు తెలిపారు.

పీహెచ్‌సీకి యోగం లేదా!

- తిరుమలగిరికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయని ప్రభుత్వం
- ఇటీవల 40నూతన మండలాలకు కేటాయిస్తూ మంత్రి వర్గం ఆమోదం
- 80శాతం పైగా మండలంలో గిరిజన తండాలే



తిరుమలగిరి మండల కేంద్రం

తిరుమలగిరి(నాగార్జునసాగర్‌): తిరుమలగిరి గ్రామపంచాయతీ నూతన మండలంగా ఏర్పడి ఏడేళ్లు కావస్తున్నా నేటికి మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రభుత్వ వైద్య ఈ మండల ప్రజలకు అందని ద్రాక్షలాగానే మిగిలిపోయింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 40 నూతన మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి వర్గం మే నెలలో ఆమోదం తెలిపింది. కానీ తిరుమలగిరి మండలానికి మాత్రం మొండి చేయి చూపింది. దీంతో మారుమూల గిరిజన ప్రాంతం, అధిక సంఖ్యలో గిరిజన ప్రజలే ఉన్నారు. వారికి ప్రభుత్వం వైద్యం అందక చాలా అవస్థలు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు. గ్రామాల్లోని ఆర్‌ఎంపీ డాక్టర్లు, ప్రైవేట్‌ ఆస్పత్రులను ఆశ్రయించి వేయిలకు వేయిలు ఖర్చు చేయాల్సిన దుస్థితి నెలకొందని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పాత మండలానికి వెళ్లాల్సిందే..

అనుముల, పెద్దవూర, నిడమనూరు మండలాల్లోని పలు గ్రామాలను కలుపుకొని తిరుమలగిరి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేశారు. ఆయా మండలాల నుంచి వచ్చిన గ్రామాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేటికీ ఆ మండలాల పరిధిలోనే ఉంది. అన్ని పనులకు ఆయా గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వస్తుండగా, ఆస్పత్రి విషయంలో మాత్రం పాత మండలానికే వెళ్లాల్సి వస్తుంది. పంచాయతీ మండల నుంచి విడిపోవడంతో ఆ గ్రామాల బాధ్యత తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండలం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా మండల సర్వసభ్య సమావేశం జరిగినా ఆ శాఖ నుంచి ఏ ఒక్క అధికారి కూడా ఇప్పటి వరకు హాజరుకాలేదు. దీంతో వారికి ఏ మాత్రం ఈ మండలంపై బాధ్యత ఉందోనని పలువురు పేర్కొంటున్నారు.

అన్ని మారుమూల తండాలే..

మండలంలోని 34 గ్రామపంచాయితీల్లో సుమారు 20 గ్రామాలకు పైగా మారుమూల తండాలే ఉన్నాయి. ఈ గ్రామాల్లో ఏదైన ప్రమాదం, ఆపద వచ్చినా ప్రైవేట్‌ వాహనాలను ఆశ్రయించాలించే. సరైన సమయానికి వాహనాలు చేరుకోవాల్సిన గమ్యానికి చేరుకోకపోవడంతో జరగరాని నష్టం జరిగిపోతుందని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మండలం నుంచి 108 వాహనం రావాలంటే పదుల కిలోమీటర్ల నుంచి రావాల్సి వస్తుందని అదే మండలానికి ప్రత్యేక వాహనం ఉన్నట్లయితే ఇబ్బందులు ఉండవని పేర్కొంటున్నారు.

ఆరోగ్యకేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



మండలం ఏర్పడి ఏడేళ్లు అవతుంది. కానీ నేటికీ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడం దారుణం. ప్రభుత్వ ఆస్పత్రి లేకపోవడంతో మారుమూల తండాలు గిరిజనులు ప్రైవేట్‌ ఆస్పత్రులను ఆశ్రయించి రూ. వేయిలు ఖర్చు చేస్తున్నారు. అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుతున్న పాలకులు, మండలాని ఆస్పత్రిని మంజూరు చేయించాలి.

- మేరావత్‌ ముని నాయక్‌, యూత్‌కాంగ్రెస్‌ నాయకుడు

108 వాహనాన్ని కేటాయించాలి



నూతనంగా ఏర్పడిన తిరుమలగిరి మండలానికి ఇప్పటి వరకు 108 వాహనాన్ని కేటాయించకపోవడం బాధాకరం. రాత్రి వేళ్లల్లో ఏదైన ఆపద ఎదురైతే ప్రైవేట్‌ వాహనాలను ఆశ్రయిస్తున్నాం. దీంతో సరైన సమయానికి ఆస్పత్రికి వెళ్లలేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి 108 వాహనాన్ని కేటాయించాలి.

- సఫావత్‌ కృష్ణానాయక్‌, దొక్కలబావితండా

నిందితులను త్వరగా గుర్తించి శిక్షించాలి



అల్వాలపాడులో వెంకన్న మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌

త్రిపురారం : వెంకన్న హత్యకు కారణమైన నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని నాగార్జున సాగర్‌ ఎమ్మెల్యే నోముల భగత్‌ యాదవ్‌ అన్నారు. మండలంలోని అల్వాల పాడు గ్రామానికి చెందిన బొలిగోర్ల వెంకన్నను చెన్నాయిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తులు గురువారం కత్తితో దాడి చేసి హత్య చేశారు. దీంతో శుక్రవారం స్థానిక బీఆర్‌ఎస్‌ నాయకులతో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే నోముల భగత్‌ యాదవ్‌ వెంకన్న ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా హత్య జరిగిన తీరు కారణాలు ఏమైనా ఉన్నాయా అని మండల బీఆర్‌ఎస్‌ నాయకులతో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ మర్ల చంద్రా రెడ్డి, అల్వాలపాడు సర్పంచ్‌ చెవుల రామయ్య, బీఆర్‌ఎస్‌ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌ యాదవ్‌, రాయనబోయిన వెన్న, గుడిపాటి మట్టయ్య, కొనకంచి సత్యం, శీలం వెంకటేశ్వర్లు, చంద్రమోహన్‌, సేవా నాయక్‌, పాశనబోయిన సైదయ్య, చెవుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నకు నివాళి

మండల కాంగ్రెస్‌ నాయకులు అల్వాల పాడులో వెంకన్న మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో త్రిపురారం మండల కాంగ్రెస్‌ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చి రెడ్డి, ఎంపీపీ గౌరవ సలహదారు అనుముల శ్రీనివాస్‌ రెడ్డి, సర్పంచ్‌ చెవుల రామయ్య, వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ బిట్టు రవి కుమార్‌ కాంగ్రెస్‌ నాయకులు, కార్యకర్తలు అధితరులు పాల్గొన్నారు

ధాన్యం తరుగుపై చర్యలేవీ!

గుర్రంపోడు : గుర్రంపోడు మండలంలో ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరుతో జరిగిన అక్రమాలపై అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అఖిల భారత విప్లవ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నర్సింహ అన్నారు. శుక్రవారం గుర్రంపోడులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారుల విచారణ తూతుమంత్రంగా ఉందని, అందరి రైతుల వద్ద నుంచి కోత వివరాలను సేకరించలేదని, బొల్లారం చామలోనిబావి గ్రామాల్లో విచారణే ఇంతవరకు జరుపలేదన్నారు. ఒక కొనుగోలు కేంద్రం ధాన్యాన్ని మరో కేంద్రం ద్వారా అప్‌లోడ్‌ చేయడం, ధాన్యం లారీ ట్రాక్‌షీట్‌లో రైతులకు తెలియకుండానే ధాన్యం విక్రయించని మరో రైతు పేరు చేరడం, పీఏసీఎస్‌ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడేలా ఇతర కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయాలు జరగడం తదితర అంశాలపై విచారణ జరిపి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారుల నిర్లక్ష్యంపై ఈ నెల 3వ తేదీన కలెక్టర్‌ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కేంద్ర పథకాలపై ఇంటింటికి వెళ్లి వివరించాలి



మిర్యాలగూడ టౌన్‌: మాట్లాడుతున్న వాసుదేవ్‌

మిర్యాలగూడ టౌన్‌ : కేంద్రం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి వివరించాలని కర్ణాటక రాష్ట్రానికి చెందిన మేరా బూత్‌ మజ్బూత్‌ కార్యక్రమం ఇన్‌చార్జ్‌లు వాసుదేవ్‌, గురునాథ్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో నిర్వహించిన బీజేపీ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అదే విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రతి ఇంటికి కరపత్రం, మినీ బుక్‌లను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొండపాటి వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పులి విద్యాసాగర్‌ అసెంబ్లీ పాలక్‌ కవిత దశరథరాజ్‌, పార్టీ కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, నాయకులు కన్వీనర్‌ రతన్‌సింగ్‌ నాయక్‌, ఎడ్ల రమేష్‌, పురుషోత్తంరెడ్డి, సీతారాంరెడ్డిలతో పాటు పట్టణ, మండల పార్టీ నాయకులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌ పాల్గొన్నారు.

దేవరకొండ : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని ఆ పార్టీ కర్ణాటక విస్తారక్‌ సౌమ్య తిప్పేస్వామి పిలుపునిచ్చారు. మేరాబూత్‌ సబ్సేమజ్బూత్‌ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పార్టీ పట్టణ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరువ చేయాలని ఆమె పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్‌, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, గాజుల మురళి, నారోజు పద్మ, జల్దా భాస్కర్‌, సహదేవ్‌, ఇడెం రవికుమార్‌, గంజి హరి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్‌-4 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



త్రిపురారంలో సిబ్బందికి పరీక్షల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ తహసీల్దార్‌

మిర్యాలగూడ టౌన్‌ : తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ ప్రక్రియలలో భాగంగా కీలకమైన గ్రూప్‌-4 రాత పరీక్షలకు మిర్యాలగూడలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలోని వేములపల్లి, దామరచర్ల, మిర్యాలగూడ పట్టణం, మండలంలో మొత్తం 43 పరీక్షా కేంద్రాల్లో శనివారం రూ.11,688 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. ప్రత కేంద్రం వద్ద 144 సెక్షన్‌ను విధించారు.

ఆలస్యంగా వస్తే పరీక్షకు అనుమతించరు

నాగార్జునసాగర్‌ : గ్రూప్‌ -4 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు రెండు పేపర్లు ఉదయం, సాయంత్రం రాయాల్సి ఉంటుందని ఆలస్యంగా వస్తే పరీక్షకు హాజరుకానివ్వరని నాగార్జునసాగర్‌ సీఐ బీసన్న తెలిపారు. శుక్రవారం పరీక్ష కేంద్రాలను సందర్శించారు. అనంతరం మాట్లాడారు. అభ్యర్థులు సకాలంలో రావాలని సూచించారు. అలాగే నందికొండ మున్సిపాలిటీలో ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. బీసీగురుకుల విద్యాలయం, సెయింట్‌జోసెఫ్‌ ఉన్నత పాఠశాల జూనియర్‌ కళాశాల , పాలిటెక్నిక్‌ కళాశాల, జెన్‌కో డీఏవీ ఉన్నతపాఠశాలలో 1,320మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు.

త్రిపురారం : మండల కేంద్రంలో నిర్వహించే గ్రూప్‌-4 పరీక్షలకు ఐదు పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు డిప్యూటీ తహసీల్దార్‌ సైదులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యానగర్‌ కాలనీలో ఉన్న జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల, ఆల్ఫా ఉన్నత పాఠశాల, స్టాన్‌ఫోర్డ్‌ ఉన్నత పాఠశాల, సాగర్‌ రోడ్డులో ఉన్న లిటిల్‌ ఫ్లవర్‌ పాఠశాల, కంపాసాగర్‌ పరిధిలోని టీఎస్‌ మోడల్‌ స్కూల్‌లను పరీక్ష కేంద్రాలనుగా ఎంపిక చేసిట్లు తెలిపారు. ఐదు పరీక్ష కేంద్రాలలో 1605 మంది నిరుద్యోగులు గ్రూప్‌-4 పరీక్షను రాయనున్నట్లు తెలిపారు.

పోలీసుల నిబంధనలు పాటించాలి

మిర్యాలగూడ అర్బన్‌ : గ్రూప్‌ -4 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ అమల్లో ఉంటుందని, నెట్‌, జీరాక్స్‌ కేంద్రాలు మూసి వేయాలని టూ టౌన్‌ సీఐ నరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష సమయంలో పోలీసుల నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రభుత్వ సూచనలు పాటించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యుత్‌ మోటార్ల వైర్ల చోరీ

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం గ్రామంలో గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వ్యవసాయ విద్యుత్‌ మోటార్ల కేబుల్‌ వైర్లను చోరీ చేశారు. గ్రామ సమీపంలోని పెద్దవాగు జలాల నుంచి తమ వ్యవసాయ పొలాలకు గ్రామానికి చెందిన పలువురు రైతులు కిలోమీటర్ల మేర పైపులైన్లు వేసుకుని పంటలను సాగు చేస్తున్నారు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు స్టార్టర్‌ బాక్సుల నుంచి వాగులోని విద్యుత్‌ మోటార్ల వరకు వేసిన కాపర్‌ కేబుల్‌ వైర్లను కట్‌ చేసి అపహరించారు. ఉదయం వ్యవసాయ మోటార్లను ఆన్‌ చేయటానికి రైతులు వెళ్లగా ఎంతకూ ఆన్‌కాకపోవడంతో అనుమానంతో చూడగా కేబుల్‌ వైర్లు అపహరణకు గురైనట్లు గుర్తించారు. మొత్తం 1500 మీటర్ల కాపర్‌ కేబుల్‌ వైరు అపహరణకు గురైందని రైతులు పేర్కొంటున్నారు. పది రోజుల క్రితం సైతం పెద్దవూరలో పది మంది రైతులకు చెందిన కాపర్‌ కేబుల్‌ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు పోయారు. ఈ విషయమై రైతులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

ట్రాక్టర్‌లో డీజిల్‌, బ్యాటరీ అపహరణ

గుర్రంపోడు : మండలంలోని కొండాపురం గ్రామంలో గురువారం రాత్రి తన ఇంటి ఎదుట నిలిపిన ట్రాక్టర్‌ నుంచి 40లీటర్ల డీజిల్‌తో పాటు, బ్యాటరీని గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు బాధిత రైతు గాదెపాక చిరంజీవి తెలిపారు. ఈ మేరకు గుర్రంపోడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

నిరుపేదలకు అండగా బుసిరెడ్డి ఫౌండేషన్‌



తిరుమలగిరి : ఆర్థిక సాయం, నిత్యావసర వస్తువులు అందజేస్తున్న పాండురంగారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్‌): నిరుపేదలకు ఎల్లవేళలా బుసిరెడ్డి ఫౌండేషన్‌ అండగా ఉంటుందని ఆ సంస్థ చైర్మన్‌ పాండురంగారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎర్రచెరువుతండా. జాల్‌తండా, నెల్లికల్లు గ్రామాల్లో 22నిరుపేద కుటుంబాలకు ఒకొక్కరికి రూ. 5వేల చొప్పున రూ.లక్షా పదివేలను అలాగే ప్రతి కుటుంబానికి రూ 5వేల విలువ గల నిత్యావసర వస్తువులను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా అకాల మరణం చెందినట్లయితే ఆరోజు ఆ కుటుంబానికి, బంధువులకు ఫౌండేషన్‌ తమ ఇంటి వద్దకు వచ్చి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచులు జగినిజోగా నాయక్‌, పమ్మి జనార్దన్‌రెడ్డి, కేశావత్‌ జ్యోతిరామకృష్ణ నాయక్‌, ప్రభావతి సంజీవరెడ్డి, ఉప సర్పంచులు ప్రదీప్‌రెడ్డి, రమేష్‌ నాయక్‌, జలీల్‌పాషా, నాయకులు బుర్రి రాంరెడ్డి, పంచ కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకన్న, ముస్తఫా, కరీం, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

జింక్‌ బస్తాల పంపిణీ

పెద్దవూర : మండలంలోని పలు గ్రామాలకు చెందిన 100మంది రైతులకు బుసిరెడ్డి ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో లింగంపల్లి గ్రామంలో జింక్‌ బస్తాలను ఆ సంస్థ చైర్మన్‌ పాండురంగారెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒక్కో రైతుకు రూ.720ల విలువ గల పది కిలోల జింక్‌ బ్యాగులను ఉచితంగా అందించి మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న 20మంది వీధి వ్యాపారులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి విలువైన స్టాండుతో కూడిన గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నడ్డి లింగయ్య, సుంకిరెడ్డి ప్రభావతిసంజీవరెడ్డి, తిరుమలగిరిసాగర్‌ వైస్‌ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, కర్నాటి మునిరెడ్డి, ఉదయ్‌, అనిల్‌, సోమ కృష్ణమూర్తి, పవన్‌, సోమ అశోక్‌ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

మాడుగులపల్లి : గ్రామాల అభివృద్ధికి బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జెడ్పీ కో ఆప్షన్‌ సభ్యుడు మోసిన్‌ అలీ అన్నారు. మాడుగులపల్లి మండలంలోని సీత్యాతండాలో శుక్రవారం పంచాయతీ భవనానికి జెడ్పీటీసీ సైదులు, సర్పంచ్‌ సుధాకర్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. 500లోపు జనాభా ఉన్న తండాలను, గూడేలను పంచాయతీలుగా గుర్తించిన ఘనత బీఆర్‌ఎస్‌ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి సీఎం కేసీఆర్‌ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి, ఉప సర్పంచ్‌ వెంకన్న, ఎంపీటీసీ కత్తి కనకారెడ్డి, ఎంపీఓ రవికుమార్‌, పీఆర్‌ఏఈ నరేష్‌, పంచాయతీ కార్యదర్శి నవ్య, నాగేందర్‌, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి



విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న కోటిరెడ్డి

కొండమల్లేపల్లి : విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని అప్‌గ్రేడ్‌ మై క్లాస్‌ రూం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు తేర కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం నిర్వహణ కోసం సుమారు రూ.80వేలు వెచ్చించి 700 పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏపల్లి మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన తాను 20 ఏళ్ల క్రితమే అమెరికాకు వెళ్లి స్థిరపడినప్పటికీ మాతృభూమికి సేవా చేయాలని ఉద్దేశంతో స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసుకొని ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన్ను ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సత్యనారాయణ, సీహెచ్‌.శ్రీనివాస్‌, కొర్ర లోక్యనాయక్‌, నల్లా నర్సింహ, ఎబినైజర్‌, శ్రీపతిరావు, సంస్థ ప్రతినిధులు శ్రీహరి, పిల్లి రవి, అనంతరెడ్డి, కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

గన్యానాయక్‌ తండాలో విషాదఛాయలు

దేవరకొండ : దేవరకొండ మండలం గన్యానాయక్‌ తండాకు చెందిన ఇద్దరు యువకులు రంగారెడ్డి జిల్లా యాచారం మండలం తమ్మలోనిగూడ గేట్‌ సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. తండాకు చెందిన నేనావత్‌ హిక్యా, చిట్టి దంపతుల మూడో కుమారుడు నేనావత్‌ వెంకటేష్‌(26) హైదరాబాద్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ అక్కడే ఉంటున్నాడు. అదే తండాకు చెందిన నేనావత్‌ శ్రీను, చిట్టి దంపతుల కుమారుడు అనిల్‌(19) హైదరాబాద్‌లో ఉంటూ చదువుకుంటున్నాడు. వెంకటేష్‌ కారులో గురువారం స్వగ్రామమైన తండాకు వచ్చాడు. అప్పటికే తండాలో ఉన్న అనిల్‌ ఇద్దరు కలిసి రాత్రి తొమ్మిది గంటల సమయంలో హైద్రాబాద్‌కు బయల్దేరారు. ఈ క్రమంలో తమ్మలోనిగూడ గేట్‌ వద్ద రోడ్డుపై నిలిపి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలైన ఇద్దరూ అక్కడికక్కడే చనిపోయారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను స్వగ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. మృతుల కుటుంబాలను ఆదివాసి కాంగ్రెస్‌ జాతీయ కో-ఆర్డినేటర్‌ నేనావత్‌ కిషన్‌నాయక్‌, సర్పంచ్‌ గోపాల్‌నాయక్‌ లు పరామర్శించారు.

లయన్స్‌ క్లబ్‌ వనిత సేవలను విస్తరిస్తాం

మిర్యాలగూడ : పట్టణంతోపాటు మిర్యాలగూడ పరిసర గ్రామాల్లో సైతం లయన్స్‌క్లబ్‌ వనిత డైమండ్‌ సేవలను విస్తరిస్తామని క్లబ్‌ అధ్యక్షురాలు రాయపూడి ఆశాలత అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ లయన్స్‌క్లబ్‌ వనిత డైమండ్‌ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా రాయపూడి ఆశాలత, కార్యదర్శిగా మాశెట్టి గీత, కోశాధికారిగా సంతోషిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆశాలత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించేందుకు తమ క్లబ్‌ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్‌ రీజియన్‌ చైర్మన్‌ మాశెట్టి శ్రీనివాస్‌, జోనల్‌ చైర్మన్‌ భాగ్యలక్ష్మి, రాయపూడి జగన్‌మోహన్‌రావునాయుడు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

మిర్యాలగూడ అర్బన్‌: రాష్ట్ర ప్రభుత్వ ఒబీసీ కులాలకు రూ.లక్ష ఆర్థిక సాయం పథకంలో లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పథకంలో అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికే ఇచ్చే విధంగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ధ్రువీకరపత్రాల జాప్యంతో లేటుగా దరఖాస్తు చేసిన వారికి ఆర్థిక సాయం అందించాలని కోరారు.

బాతురూమ్‌ నిర్మాణ తగాదాలో ఇరువురికి గాయాలు

నాగార్జునసాగర్‌: నందికొండ మున్సిపాలిటీలోని పైలాన్‌కాలనీలో మత్స్యకారుల బజారులో బాతురూము నిర్మాణంలో వచ్చిన గొడవతో కర్రలతోదాడి చేయగా ఇరువురు గాయపడిన సంఘటన గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. విజయపురి టౌన్‌ ఎస్‌ఐ సురేష్‌ తెలిపిన వివరాల ప్రకారం మత్స్యకారులైన కోడె విజయ్‌, కోడె నూకరాజు గరికన రాజారావుల ఇళ్లు పక్కపక్కననే ఉన్నాయి. నిత్యం బండ్లు, మనుషులు వెళ్లేదారిలో బాతురూము నిర్మాణం చేస్తున్నారనే తగాదా ఇరు కుటుంబాల మధ్య ఉంది. శుక్రవారం రాత్రి ఆడవాళ్ల గొడవ పడగా కోడె విజయ్‌ స్నేహితులైన కొర్రబండి, పవన్‌లు రాజారావు కుమారులైన గరికిన మల్లిఖార్జున్‌(19) గరికిన తరుణ్‌(21)లను టేకు కర్రతోపాటు పొయ్యిలో మండుతున్న కట్టెతో కొట్టడంతో ఒకరికి తలకు, మరొకరికి పొట్టపై గాయాలయ్యాయి. తలకు గాయమైన మల్లికార్జున్‌ను సాగర్‌లో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మిర్యాలగూడకు తరలించారు. గాయం తలకు, లోతుగా కావడంతో ఆస్పత్రిలో నిఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. తరుణ్‌కు పొట్టపై కాలడంతో సాగర్‌ ఆస్ప త్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలి పారు. కొర్రబంటి, పవన్‌లు పరా రీలు ఉన్నారని ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఉద్యోగులకు పదవీ విరమణ సహజం



సక్రునాయక్‌ను సన్మానిస్తున్న అధికారులు

మిర్యాలగూడ : ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల నిర్వహణ అనంతరం పదవీ విరమణ సహజమని ఎన్‌ఎస్పీ డీఈలు బుచ్చిబాబు, కేశవ్‌, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌ జిల్లాల మార్కెటింగ్‌ డీఈ నాగేశ్వర్‌రావులు అన్నారు. శుక్రవారం ఎన్‌ఎస్పీ సబ్‌ డివిజన్‌-1లో లస్కర్‌గా విధులు నిర్వహించిన సక్రునాయక్‌ పదవి విరమణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సాగునీటి సరఫరా సమయంలో ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోని రైతులకు నీరు అందించే విషయంలో సక్రునాయక్‌ విశేష కృషి చేశారన్నారు. పదవి విరమణ అనంతరం సమాజ సేవకు అంకితమవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జేఈ శ్రీనివాస్‌, ఏడీఈ అనిత, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్‌, డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్‌ శంకర్‌నాయక్‌, సీతారాం నాయక్‌, సైదానాయక్‌, శంకర్‌నాయక్‌, హనుమానాయక్‌, మాత్యానాయక్‌ తదితరులు పాల్గొన్నారు.